RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక




సంపుటి : 04 | సంచిక : 279 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | ఆదివారం, సెప్టెంబర్ 6, 2026 | పేజీలు : 8 | వెల: 3 రూ.

Volume: 04 | Issue :279 | Rangareddy | Editor: Ganji Venkatesh | Monday, September 6, 2026 | Pages:8 | Price: 3/-

# సీట్లు పెరిగితే 117 గెలుస్తాం

- ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?
- సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా
- సిద్దిపేటలోనూ కాంగ్రెస్ దే గెలుపు
- వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చు
- ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదు
- ప్రజా సమస్యలు కేసీఆర్ ప్రస్తావించరా?
- ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- కిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్?కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ. 22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్

03

## రెండేళ్లలో టీచర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తా

- విద్యారంగ రూపురేఖలనుమార్చేస్తా
- ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది
- అనేక సంస్కరణలు, మార్పులు తేస్తున్నాం
- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ
- కోడంగల్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

03





## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, చైర్మన్?

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని

03

## సీఎం రేవంత్ ను దూషించలేదు

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):



కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై అవకాశం దొరికినప్పుడల్లా విమర్శనాస్త్రాలు సంధించే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారిగా యు-టర్న్ తీసుకున్నారు. తాను రేవంత్ రెడ్డిని ఎప్పుడూ దూషించలేదని, కేవలం ఒకట్రెండు అంశాల్లో మాత్రమే అభిప్రాయ భేదాలు వచ్చాయని క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేసిన ఆయన, సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్, డిప్యూటీ సీఎం నియోజకవర్గం మధిర స్థాయిలోనే తన మునుగోడు నియోజకవర్గానికి కూడా రూ. 2 వేల కోట్ల నిధులు వచ్చాయని ప్రశంసల జల్లు కురిపించారు. త్వరలో జరగబోయే సీఎం బహిరంగ సభకు వేలాది మంది కార్యకర్తలతో తరలివెళతానని చెప్పారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

- 22 ఏ తో ప్రజల భూములను లాక్కునే కుట్ర
- కేసీఆర్ ప్రభుత్వం బాటలో రేవంత్ కూడా..
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

03

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

- దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్
- హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి
- గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం
- దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సిఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు.

ఈ డేటా సెంటర్ సామర్థ్యం గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు




లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే

03

## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు..

- సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?
- ప్రభుత్వం కుంభకోణాలమయం అయింది
- రేవంత్ సర్కార్ తీరుపై హరీశ్ రావు ఫైర్
- మంచిర్యాల వేదికగా హరీశ్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. గతంలో

03



## కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తృటిలో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డారు. కరీంనగర్‌కు వెళుతుండగా శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు పాక్షికంగా దెబ్బతిన్నప్పటికీ, కేటీఆర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి, యువజన సదస్సులో పాల్గొనేందుకు కేటీఆర్ శనివారం బయలుదేరారు. మార్గమధ్యలో

03



## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని

03



## ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలి

- 12 ఏళ్ల కిందటి కాలనీని 22ఏలో చేర్చారు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ భూముల సమస్యపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులతో 55 ఎకరాల్లో 1,500 ఇళ్ల నిర్మాణం జరిగి 12 ఏళ్లు గడుస్తోందని... ఇప్పుడు ఉన్నట్టుండి ఆ ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బాధితుల పక్షాన పోరాడతానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన

03

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### విద్యా రంగానికే జీవితం అంకితం

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 - 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.ꠀ1ꠀ ꠀ2ꠀ ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.ꠀ3ꠀ భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి. గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పేర్కొన్నారు. ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది.విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948-49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంస్థలకు ఇచ్చే "డీమ్డ్ విశ్వవిద్యాలయాల" హోదా అనే భావన కూడా రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సుల నుంచే ఉద్భవించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు.ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.ꠀ4ꠀꠀ5ꠀ అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండవవాడు.ꠀ6ꠀ వారి కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది. ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతిలో గడిచింది. అతని తండ్రి స్థానిక భూస్వామి సేవలో సబార్డినేట్ రెవెన్యూ అధికారి. అతని ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కె.వి. హైస్కూల్‌లో సాగింది. 1896లో ఆయన తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాలకు తరువాత వాలాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు.ꠀ7ꠀ బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన.

....

# 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

- 60 ఏళ్ల మహిళను రక్షించిన సిబ్బంది
- ఇంకా తీవ్రంగా శ్రమిస్తున్న రెస్క్యూ బృందాలు
- ఇప్పటివరకు 1,344కు చేరిన మృతుల సంఖ్య



న్యూఢిల్లీ, సెప్టెంబర్5(పద్మక్రాంతి): నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది. భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ట అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శుక్రవారం త్రిశూలీ-3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాలు ఎక్కువగా నీటిలో ఎక్కువకాలం ఉండటం, బురద, శిథిలాల కింద చిక్కుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా లభించకపోవడంతో మృతుల గుర్తింపు అధికారులకు పెద్ద సవాలుగా మారింది. ఇప్పటివరకు అవసరమైన ప్రక్రియలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయ్యాక 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు. అయితే గుర్తింపు పూర్తైన 96 మృతదేహాలను మాత్రమే కుటుంబాలకు అప్పగించారు. మృతుల గుర్తింపులో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి. ఇందుకోసం మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను కుటుంబ సభ్యుల జీవ నమూనాలతో సరిపోల్చాల్సి ఉంటుంది. నువాకోట్‌లోని తాత్కాలిక ఫీల్డ్ ఆసుపత్రిలో డీఎన్ఏ నమూనాల సేకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి. రహదారి సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు భూసంబంధిత రవాణాను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 1,344 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో దాదాపు 5 వేల మంది ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. గల్లంతైన వారిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా ప్రజలను రక్షించారు. నేపాల్‌లోని ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. చిత్వాన్‌లో అత్యధికంగా 360 మృతదేహాలు లభించగా, పశ్చిమ నావల్‌పరాసీలో 230, తూర్పు నావల్‌పరాసీలో 222 మృతదేహాలు వెలికితీశారు. మిగిలినవి నువాకోట్, రసువా, గోర్ఖా, ధాదింగ్, తనహున్ జిల్లాల్లో లభించాయి.

# కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

- అసెంబ్లీ సమావేశాలు ముగియగానే కార్యాచరణ
- ప్రస్తుతం కేబినెట్‌లో మూడు ఖాళీలు
- నామినేటెడ్ పదవులు కూడా ఒకే సారి భర్తీ
- సరిగ్గా పని చేయని వారికి తప్పని ఉద్వాసన



హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి): తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అత్యంత కీలకమైన రాజకీయ ఘట్టానికి తెరలేపుతోంది. మంత్రివర్గంలో మార్పుచేర్పులు ,ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి తుది అనుమతి లభించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగియగానే ఈ విస్తరణ ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ పరిణామం కేవలం పదవుల పెంపకానికే పరిమితం కాకుండా, పార్టీపై , పాలనపై సీఎం తన పట్టును మరింత బిగించే ప్రక్రియగా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సాంకేతికంగా ఖాళీలు ఏర్పడగా, కొండా సురేఖ బర్తరఫ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రాతినిధ్యంతో పాటు బీసీ మహిళా స్థానం ఖాళీ అయింది. అంటే ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయి. దీంతో పాటు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాతినిధ్యాన్ని కల్పించడం సీఎం రేవంత్ ముందున్న ప్రధాన లక్ష్యం. మూడేసి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పనితీరు సరిగ్గా లేని కొంతమంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారి స్థానంలో నూతన ముఖాలకు అవకాశం కల్పించేందుకు విస్తృత సాయిలో ప్రణాళిక సిద్ధమైంది. కొండా సురేఖను తప్పించిన వెంటనే, నష్ట నివారణ చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక బీసీ మహిళా నేతలకు ఉన్నతమైన నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం ద్వారా తన సామాజిక వ్యూహాన్ని చాటుకున్నారు. కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద , కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి లను నియమించడం ద్వారా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశామనే సంకేతాన్ని పంపించారు. ఇదే సూత్రాన్ని రాబోయే కేబినెట్ భర్తీలోనూ పాటిస్తూ ఒక బీసీ మహిళకు మంత్రిపీఠం దక్కేలా రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు, పాత కాంగ్రెస్ నేతలు , కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతల మధ్య సమన్వయం పాటించడం ఈ కేబినెట్ విస్తరణలో రేవంత్ రెడ్డికి ఎదురుకానున్న పెద్ద పరీక్ష. పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడిన సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. అధిష్టానంతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగిస్తూ దిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. అయితే, మంత్రివర్గంలో కేవలం రాజకీయ సమీకరణాలే కాకుండా, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఉపయోగపడే డైనమిక్ నాయకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విస్తరణ ద్వారా రేవంత్ రెడ్డి కేవలం ఖాళీలను పూరించడమే కాకుండా, పనితీరు సరిగ్గా లేని మంత్రులకు హెచ్చరిక పంపేలా పెర్ఫార్మెన్స్ బేస్డ్ ప్రక్షాళన చేయనున్నారు. ఐటీ, రెవెన్యూ, నీటిపారుదల వంటి కీలక శాఖలు తప్ప మిగిలిన శాఖల్లో పనితీరును సమీక్షించి, సమర్థులైన అధికారులకు మరియు మంత్రులకు తగిన రీతిలో పోర్ట్‌ఫోలియోలను పునర్విభజించే అవకాశం ఉంది. ఈ దిశగా ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు కూడా పూర్తవ్వడం పాలనాపరమైన మార్పులకు సంకేతంగా నిలుస్తోంది.రాబోయే కేబినెట్ విస్తరణ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక రకమైన పొలిటికల్ రీసెట్ కాబోతోంది. అంతర్గత అసమ్మతికి తావులేకుండా, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ, నామినేటెడ్ పదవులు , కేబినెట్ బెర్తలను ఒకేసారి భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వంపై మరియు కాంగ్రెస్ క్యాడర్‌పై తన అజమాయిషీని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించుకోనున్నారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

## ఉక్రెయిన్‌పై 3రోజుల పాటు దాడులను నిలిపివేసిన పుతిన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్5(పద్మక్రాంతి): రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలకు అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా-ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేశాయి. జెలెన్‌స్కీ, పుతిన్ ప్రకటించిన 3 రోజుల విరామం శాశ్వత శాంతి ఒప్పందానికి బాటలు వేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకారం, శనివారం అర్ధరాత్రి నుంచి కీవ్‌పై మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు జరపకూడదని పుతిన్ ఆదేశించారు. అమెరికా ప్రతినిధుల ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విట్‌కాఫ్, కుష్నర్ శనివారం మాస్కో చేరుకున్నారు. రష్యా ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ విమానాశ్రయంలో వారికి స్వాగతం పలికారు. 'వెల్‌కమ్ టు మాస్కో పీస్‌మేకర్స్' అంటూ వారి రాకకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అమెరికా ప్రతినిధులు ఆదివారం కీవ్‌కు వెళ్లే అవకాశం ఉంది. గతంలో వీరు మాస్కోను సందర్శించినప్పటికీ, కీవ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అమెరికా ప్రతినిధుల పర్యటన సమయంలో ఉక్రెయిన్ కూడా వైమానిక దాడులను నిలిపివేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఇప్పటికే ప్రకటించారు. రష్యా కూడా ఇదే విధంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అయితే అమెరికా ప్రతినిధుల రాకకు ముందు రష్యా కీవ్, బోరిస్పిల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపై దాడులు చేసిందని జెలెన్‌స్కీ ఆరోపించారు. అమెరికా ప్రతినిధులు విమానంలో ఉక్రెయిన్‌కు చేరుకునే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ దాడులు జరిగి ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తమ డ్రోన్లు, క్షిపణుల కారణంగా రష్యా గగనతలం కూడా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్న జెలెన్‌స్కీ, తదుపరి వారంలో రష్యా గగనతలానికి సంబంధించి తమ చర్యలను సర్దుబాటు చేసుకుంటామని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఐదో ఏడాదిలోకి ప్రవేశించినప్పటికీ, కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం విషయంలో ఇప్పటివరకు స్పష్టమైన పురోగతి కనిపించలేదు. దాదాపు 1,250 కిలోమీటర్ల ఫ్రంట్‌లైన్‌లోనూ ఇరు దేశాల దళాలు పెద్దగా ముందడుగు వేయలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అమెరికా ప్రతినిధుల మాస్కో, కీవ్ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. పుతిన్ ప్రకటించిన 72 గంటల దాడుల విరామం చర్చలకు అనుకూల వాతావరణం కల్పిస్తుందా? అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాలు మళ్లీ చర్చల బాట పడతాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.శాంతి చర్చలు నిలిచిపోవడంతో ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను మరింత తీవ్రతరం చేసింది. కీవ్‌తో పాటు పలు నగరాలపై రాత్రి మాత్రమే కాకుండా పగటి వేళల్లోనూ దాడులు జరుగుతున్నాయి. శుక్రవారం రష్యా డ్రోన్ కీవ్‌లోని ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ (ఎస్?బీయూ) ప్రధాన కార్యాలయాన్ని ఢీకొట్టింది. రష్యాలోని సైనిక లక్ష్యాలపై దీర్ఘశ్రేణి దాడులు నిర్వహిస్తున్న ఉక్రెయిన్ సంస్థల్లో ఎస్?బీయూ కూడా ఒకటి. మరోవైపు ఉక్రెయిన్ కూడా రష్యాలోని సైనిక స్థావరాలు, చమురు శుద్ధి కేంద్రాలు, ఇతర కీలక ఆర్థిక మౌలిక వసతులపై డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడంతో పాటు యుద్ధ ప్రభావాన్ని అక్కడి ప్రజలకు తెలియజేయాలన్నది ఉక్రెయిన్ వ్యూహంగా కనిపిస్తోంది. రష్యా రోస్టోవ్, వొరోనెజ్ ప్రాంతాల నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడంతో పాటు రాత్రికి 167 దాడి డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. వీటిలో షహెద్ తరహా డ్రోన్లతో పాటు జెరాన్, డీకాయ్ డ్రోన్లు ఉన్నాయని పేర్కొంది. ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థలు 128 డ్రోన్లను కూల్చివేయడం లేదా అడ్డుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.

# ఎవరు పడితే వాళ్లను పార్టీలోకి చేర్చుకోబోం

- కొండా సురేఖ చేరికపై బీజేపీ నేత మురళీధర్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి): మాజీ మంత్రి కొండా సురేఖ బీజేపీలో చేరనున్నారంటూ వస్తున్న వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఈ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చుతూ, పార్టీలో చేరికలపై తమకంటూ ఒక స్పష్టమైన విధానం ఉందని తెలిపారు. "ఎవరిని పడితే వారిని పార్టీలో చేర్చుకోబోం" అని ఆయన శనివారం స్పష్టం చేశారు. కొండా సురేఖ చేరిక ప్రచారం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని మురళీధర్‌రావు ఆరోపించారు. "ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి కథనాలను ప్రచారంలోకి తెస్తున్నారు" అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాలపై మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే సరైన ప్రత్యామ్నాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మురళీధర్ రావు చేసిన ఈ వ్యాఖ్యలతో కొండా సురేఖ చేరికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లయింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

మొదటి పేజీ తరువాయి ..

కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నారు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధానాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపాయాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

"ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతోపాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో టీచర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తా

మొదటి పేజీ తరువాయి ..

హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

రాష్ట్రంలో విద్యారంగ రూపురేఖలను మార్చేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, విద్యాశాఖలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని, తనకు రెండేళ్ల సమయం ఇస్తే అన్ని సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తల్లిదండ్రులతో సమానంగా సమాజంలో పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత పాలకుల హయాంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో పడివున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో పూర్తి చేసిందని గుర్తుచేశారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ఎక్కడా ఎలాంటి లోపాలు, అభ్యంతరాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. "రాష్ట్రంలో కొత్తగా 88 మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నాను. అందుకే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా బాధ్యత. సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యాశాఖ కమిషన్ ద్వారా దశాబ్దాలుగా పేరుకుపోయిన ఎన్నో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ సమస్యను కూడా పరిష్కరించాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి ఎంతో గౌరవం ఉందని చెబుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించడం నన్ను ఎంతో బాధించింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు రోడ్డెక్కడం తగదు. చర్చల ద్వారానే పరిష్కారం దొరుకుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. గత జ్ఞాపకాలు, విద్యా ప్రగతిని ప్రతిబింబించే చిత్రాలను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ బోధనారంగంలో మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పాలిటెక్నిక్ విద్యా విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విషయంలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నారన్న రేవంత్? రెడ్డి, అలాంటి వారి ట్రాప్?లో పడొద్దని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మనమంతా పునరంకితమవుదామని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి, ఉపాధ్యాయుల బాధ్యత తాను చూసుకుంటానని, విద్యార్థుల బాధ్యత టీచర్లు చూసుకోవాలని సూచించారు. అంతకుముందు కొడంగల్ నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఓట్లను తొలగించి దొంగ దెబ్బ తీయాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించాలని చూస్తున్నారన్న ముఖ్యమంత్రి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. గతంలో ఎన్నికల్లో ఓడించేందుకు ఈడీ, సీబీఐ ఉపయోగించేవారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే కుట్రకు బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్న రేవంత్ రెడ్డి, అందరూ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

# సీట్లు పెరిగితే 117 గెలుస్తాం

మొదటి పేజీ తరువాయి ..

కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు. మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

# భారీగా పెరగనున్న ఆటో చార్జీలు!

- బేసిక్ చార్జీగా 30 రూపాయలు నిర్ణయం
- ప్రభుత్వం ఆమోదమే తరువాయి..



హైదరాబాద్, సెప్టెంబర్5(పద్మక్రాంతి):

రవాణాశాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి ఈ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు పంపించారు. ఈ సిఫార్సులకు ప్రభుత్వం లాంఛనంగా ఆమోదం తెలిపిన వెంటనే కొత్త చార్జీల అమలుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. అధికారుల కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం, ఆటోలకు కొత్త బేసిక్ చార్జీగా తొలి 1.6 కిలోమీటర్ల దూరానికి రూ.30 నిర్ణయించాలని సూచించారు. ఆ తర్వాతి ప్రతి కిలోమీటరు ప్రయాణానికి రూ.14 వసూలు చేయాలని ప్రతిపాదించారు. ట్రాఫిక్ లేదా ప్రయాణికుల కోసం వేచి ఉండే సమయానికి సంబంధించి నిమిషానికి 75 పైసలు నిరీక్షణ చార్జీగా వసూలు చేయాలని పేర్కొన్నారు. ఇక రాత్రి వేళల్లో (నైట్ చార్జీలు) ప్రయాణించే వారికి సాధారణ చార్జీ కంటే 50 శాతం అదనంగా అమలు చేయాలని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్ జేఏసీ యూనియన్లు తమ 14 ప్రధాన డిమాండ్ల సాధన కోసం గతంలో ఆగస్టు 7న నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ఆ సమయంలో ప్రభుత్వం, రవాణా శాఖ ఉన్నతాధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చలలో 15 రోజుల్లోగా చార్జీల పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నారు.

ఈ క్రమంలో డీటీసీ సురేశ్ రెడ్డి, ఎంవీఐ శ్రీనివాస్ తదితర అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిస్థితులను, దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరు (కర్ణాటక), ముంబయి (మహారాష్ట్ర), కేరళలలో అమలవుతున్న చార్జీల విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసింది. రాష్ట్రంలో గత 12 ఏళ్లుగా ఆటో చార్జీలను సవరించలేదని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ కాలంలో ఇంధన ధరలు భారీగా పెరగడంతో పాటు వాహనాల ఇన్సూరెన్స్, విడిభాగాలు, నిర్వహణ ఖర్చులు తలకుమించిన భారంగా మారాయని కమిటీ గుర్తించింది. ప్రస్తుతం ఒక కొత్త ఆటో కొనుగోలు ధర సుమారు రూ.2.55 లక్షలుగా ఉండగా, అందులో 70 శాతం వరకు బ్యాంకుల నుంచే రుణాలు పొందుతున్నారు. డ్రైవర్ సగటు నెలసరి వేతనం రూ.25,000, ఒక ఆటో రోజుకు సగటున తిరిగే 161.8 కిలోమీటర్ల ప్రయాణం వంటి కీలక ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని కమిటీ లెక్కలు వేసింది. దీని ప్రకారం ప్రతి రెవెన్యూ-ఎర్నింగ్ కిలోమీటరుకు సగటు నిర్వహణ వ్యయం రూ.13.50గా తేలింది. అందుకే ప్రతి కిలోమీటరుకు రూ.14 చొప్పున నిర్ణయించాలని కమిటీ శాస్త్రీయంగా ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఈ నివేదికను పరిశీలించి మంత్రివర్గ ఆమోదంతో తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా నూతన మీటర్ చార్జీలు అమల్లోకి వస్తాయి.

మొదటి పేజీ తరువాయి ..

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, చైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు. సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.

## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు..

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలకు అందిన భూముల విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని హరీష్ రావు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మంచిర్యాల జిల్లాలో ప్రజలకు పట్టాలు అందించేందుకు జీవో 76ను తీసుకువచ్చామని హరీష్ రావు తెలిపారు. ఈ జీవో ద్వారా అర్హులైన పలువురు ప్రజలకు భూములకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించడం, భూములపై వారికి హక్కులు కల్పించడమే లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 22ఏను తీసుకువచ్చి గతంలో పంపిణీ చేసిన పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చిందని హరీష్ రావు ఆరోపించారు. దీనివల్ల పట్టాలు ఉన్నప్పటికీ ఆయా భూములకు సంబంధించిన లావాదేవీలు, ఇతర వ్యవహారాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తమ భూముల విషయంలో స్పష్టత లేకపోవడంతో పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన పట్టాలకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లాతో పాటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ హరీష్ రావు పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు. భూములు, పట్టాలకు సంబంధించిన సమస్యలపై బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం చేస్తుందని చెప్పారు. జీవో 76, జీవో 22ఏకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని హరీష్ రావు కోరారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

## ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలి

నివాసాన్ని ఏ దరఖాస్తు ఆధారంగా 22ఏ జాబితా నుంచి తొలగించారో, అదే నిబంధనలను సామాన్య ప్రజల ఆస్తులకు కూడా వర్తింపజేసి వెంటనే తొలగించాలని ఎంపీ రఘునందన్ రావు సూటిగా నిలదీశారు. కేవలం సాంకేతిక తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణలు చెబితే సరిపోదని, తక్షణమే ఆ తప్పును సరిదిద్ది ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ 22ఏ జాబితా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

అలుగునూరు వద్ద ఆగగా, పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అక్కడ కార్యక్రమం ముగించుకుని ప్రయాణం తిరిగి ప్రారంభమైన వెంటనే, కారుకు సమాంతరంగా వెళుతున్న ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగంలోని డోర్ తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో కేటీఆర్ కారులోనే ఉన్నప్పటికీ, ఆయన సురక్షితంగా బయటపడటంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. కేటీఆర్ ప్రయాణాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులైలో జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ వద్ద ఆయన కాన్వాయ్‌లోని రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గాయాలయ్యాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

- ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి
- విద్యా వాలంటరీలకు తన సొంత నిధులతో జీతాలు అందిస్తున్న హరిశంకర్ రెడ్డి
- గురువుల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్న నేతలు

**మేడిపల్లి, సెప్టెంబర్ 05 (పద్మక్రాంతి):**

గురు బ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరహః గురు సాక్షాత్ పరబ్రహ్మ, తస్మై శ్రీ గురవే నమః అని పెద్దలు చెప్పినట్లు, ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ముఖ్యమైన వాళ్ళు గురువులు మాత్రమే కాబట్టి ఉపాధ్యాయుల దినోత్సవం పునస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి గురువుల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మాణం అవుతుందని అలాంటి దేశ భవిష్యత్తును తయారు చేయడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు తన సొంత నిధులతో జీతాలను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ గారి సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ,మధు, క్రిష్ణయ్య, నర్సింహులు, శివరాజు, కళ్యాణ్,కృష్ణా స్వామి పాండు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్





- పీర్జాదిగూడలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి
- జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి
- – మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, సెప్టెంబర్05 (పద్మక్రాంతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాడిగూడ, మేడిపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్, పాలన మొదలై ఇన్ని రోజులవుతున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, తల్లిదండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ సర్కార్ చెలగాటమాడటం తగదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శారీరక దారుఢ్యంతోనే సమర్థవంతమైన పోలీసింగ్





- హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన

**మెదక్, సెప్టెంబర్ 05, (పద్మక్రాంతి):**

ఫిట్‌నెస్,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అంకితభావంతో విధులు నిర్వహించాలి. పరేడ్ ను పరిశీలించిన డీఎస్పీ ప్రసన్నకుమార్ పోలీసు శాఖలో క్రమశిక్షణ, సమన్వయం, సమయపాలనకు పరేడ్ ఎంతో కీలకమని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వారపు పరేడ్‌లో ఆయన పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు.

పోలీసులు విధి నిర్వహణలో నిరంతరం అప్రవత్తంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. పరేడ్, వ్యాయామంతో సిబ్బందిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమన్వయ భావన పెంపొందుతాయని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిబ్బంది ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుని చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ వ్యాయామం, పరేడ్‌లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాటా ఏఐజీ, ఏఐఏ సంస్థలకు సంబంధించిన హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. బీమా పథకాల ప్రయోజనాలు, సిబ్బంది కుటుంబాలకు అందే భద్రత తదితర అంశాలను టాటా అధికారులు వివరించారు.

అనంతరం సిబ్బంది కవాతు, డ్రిల్, యూనిఫాం, టర్నవుట్, క్రమశిక్షణను డీఎస్పీ పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్ తో యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**తుంగతుర్తి , సెప్టెంబర్ 5 (పద్మ క్రాంతి) :**

నాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్ అధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో ఈదుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ యూత్ డిక్లరేషన్ మోసం దగా అన్నారు. 420 అబద్ధపు హామీలతో అధికారిలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సరూర్ నగర్ వేదికగా 5 అంశాలతో కూడిన యూత్ డిక్లరేషన్ లో ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని అన్నారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ యువకులను ఉద్యమ అమర వీరులుగా గుర్తించి,వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మరియు తల్లి, తండ్రి,భార్య కు నెలవారీ రూ.25 వేలు అమరవీరుల పెన్షన్ ఇవ్వకుండా మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన మొదటి యాడాదే ఇస్తామన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయి, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి రూ 4వేలు ఎక్కడని ప్రశ్నించారు. 18 ఏళ్ళ పైబడిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎప్పుడు ఇస్తావని ప్రశ్నించారు. ప్రైవేటు పరిశ్రమలలో 75% స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేలా చట్టం తెస్తామని,యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని,నిరుద్యోగ యువకులకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని అలాగే పాత బకాయిలు చెల్లిస్తామని,గ్రామీణ యువకులకు క్రీడా అకాడమీ ఏర్పాటు చేస్తామని దొంగ హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందులో ఒకటి అంటే ఒకటి కూడా నెరవేర్చకుండా నిరుద్యోగులను అన్యాయం చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాగారం మండలం అధ్యక్షులు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య అధికారప్రతినిధి చిల్లర చంద్రమౌళి మంచినీళ్ళ మహేందర్ తిగుళ్ళ యాదగిరి చిలుకూరి చిరంజీవి దర్శనం శేఖర్ ఎర్ర నరేష్ చిలుకూరి మణి కుమార్ మధు ఎల్లస్వామి వెంకటేష్ సాయి కిరణ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకులు

# గుర్రపు కృష్ణ జన్మదిన వేడుకలు.



**అందోల్. సెప్టెంబర్. 05 (పద్మక్రాంతి)**

ఆందోల్ జోగిపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆబిద్ ఆధ్వర్యంలో గజమాల వేసి సాల్వతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు కృష్ణ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ మైనార్టీ నాయకులు బాబా మహమ్మద్ రసూల్ మమ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు మైనార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైభవంగా ముగిసిన ఓం నమశ్శివాయ

# నిరంతర సప్త భజన



**పాపన్నపేట, సెప్టెంబర్ 05:(పద్మక్రాంతి)**

మండల పరిధిలోని కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం ఆఖరి వారంలో గ్రామ పెద్దలు,యువకులు, భక్తజన మండలి సభ్యుల,ఆధ్వర్యంలో నిర్వహించే ఓం నమశ్శివాయ నిరంతర తాళ సప్త:భజన, కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది ఆదివారం ప్రారంభమై ఎంతో భక్తి శ్రద్దలతో 24 గంటలు నిర్విఘ్నంగా ఏడు రోజులపాటు కొనసాగింది చివరి రోజైన శనివారం ముగింపు దైవ కార్యానికి భక్తులు స్వామివారికి జలకడవలు సమర్పించి ప్రసన్నాంజనేయ స్వామికి పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఆలయ అర్చకులు రమేష్ శర్మ, బసవలింగప్ప, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శివ నామ స్మరణ విరమించారు అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం ఓం నమశివాయ అనే శివ నామస్మరణతో మారుమోగింది. హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన మున్నూరు వెంకటేశం,శ్రీ వాణి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా,ఆలయ అర్చకులు మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శివనామ స్మరణ చేసే భక్తులకు దైవ అనుగ్రహంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. శివ నామంతో సకల పాపాలు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయని, ఆయురారోగ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. భక్తితో చేసే నామస్మరణకు మించిన యజ్ఞం,యాగం మరొకటి లేదని తెలిపారు.ఏడు రోజుల కార్యక్రన్నీ విజయవంతం చేసిన భక్తులకు గ్రామ పెద్దలకు, మరియు సహకరించిన దాతలకు, భజన మండలి మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ గ్రామాల భక్తులు, భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు కు ఎంపికైన ఎం.డీ శిరీన్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 5 (పద్మ క్రాంతి) :**

నాగారం మండలం కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎం.డీ శిరీన్ అందించిన విశిష్ట సేవలను తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ గురించి ప్రశంసిస్తూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. అట్టి అవార్డు ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5(పద్మక్రాంతి):**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## వంగూర్ శ్రీ గెల్వలాంబ మాతాకు వెండి ఖడ్గం సమర్పించిన గణేష్ రావు...



**పద్మక్రాంతి, సెప్టెంబర్ 05,(కల్వకుర్తి ప్రతినిధి)**

వంగూర్ మండలంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఈ సందర్భంగా వంగూర్ మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక కానుకగా రూ.50,000 విలువైన వెండి ఖడ్గాన్ని సమర్పించారు. ఆలయానికి చేరుకున్న గణేష్ రావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి ఖడ్గాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ శ్రీ గెల్వలాంబ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలని కోరుకున్నారు. వెండి ఖడ్గం సమర్పించిన వేనేపల్లి గణేష్ రావు దంపతులను ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు ఉ ఉన్నారు.

### పాపన్నపేట శ్రీవిద్యా పాఠశాలలో ఘనంగా

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు






**పాపన్నపేట,సెప్టెంబర్ 05 (పద్మక్రాంతి)**

మండల కేంద్రమైన పాపన్నపేట శ్రీ విద్యా పాఠశాలలో శనివారం రోజు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. క్రమశిక్షణ,నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్షమని ఆయన పేర్కొన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపల్, కరస్పాండెంట్, వికలాక్షప్ప, పి.సుమన్, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల పీటీలు,నిఖిత,కృష్ణ ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్,విలాస్,ఆర్గిల్, వసుంధర,ఇందిరా, సుజాత,వనజ,గౌతమి, స్రవంతి,అశ్విని,నిర్మల, సునీత,ప్రియాంక, విజయ,దుర్గ,లావణ్య, షీలా,అనురాధ,పల్లవి, అపూర్వ,స్నేహ,కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు







**మిడ్జిల్, సెప్టెంబర్ 05 (పద్మ క్రాంతి):**

మిడ్జిల్ మండల కేంద్రంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు పూలతో అందంగా ముగ్గులు వేసి ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారం నేర్పేది గురువులేనని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు కూడా తమకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ఆనందంగా సాగాయి.

ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఆలేరులో అయిలన్న విజయం ఖాయం

- ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు అర్దరహితం
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోన్న ప్రభుత్వం
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిరంతర కృషితో ఆలేరు అభివృద్ధి
- మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య



**ఆలేరు, సెప్టెంబరు 5 (పద్మక్రాంతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు, ధర్నాలు అవాస్తవాలని, ఆలేరులో అయిలన్న విజయం ఖాయమని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పాలనను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలకు కళ్లు మండుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలేరులో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసన్న సంక్షేమ పాలనపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని తెలిపారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా, రూ.500 కే గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటుగా ఆరోగ్య భీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని చిత్తశుద్ధి ఉంటే వారి హయాంలో జరిగిన అభివృద్ధిపై, ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. కేవలం విలేఖరుల సమావేశాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా పెట్టి విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గతంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇకనైనా నిర్మొహమాటపు రాజకీయాలు మానుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికలలో ఆలేరులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సమ ఉజ్జీగా నిలబడే అభ్యర్థి లేడన్నారు. అయిలయ్య ఆలేరు ప్రజల మనసులో ఉన్నారని, పోటీలో ఎవరున్నా అయిలన్న గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి






- **ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమరశంఖం**
- **ప్రచార పోస్టర్ల ఆవిష్కరణలో టీజీఈజేఏసీ నాయకులు, అధికారులు**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు 5 (పద్మక్రాంతి) :**

సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని టీజీఈజేఏసీనాయకులు పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ ధరణికోట భగత్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రచార పర్యటనలో భాగంగా శనివారం యాదగిరిగుట్ట, రాజాపేట, ఆలేరు, మోటకొండూరు మండలాల్లో 'చలో హైదరాబాద్' ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్, రాజాపేట తహసీల్దార్ రవి కిరణ్, ఆలేరు తహసీల్దారు ఆంజనేయులు మాట్లాడుతూ.. సంఘాలు వేరైనా సమస్యలు ఒక్కటే అని ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి సహకరించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట, రాజాపేట, ఆలేరు ఎంపీడీవోలు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆయా మండలాల నుండి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తారని చెపారు. కుల, మత, సంఘాల విభేదాలు లేకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆలేరు మున్సిపల్ మేనేజర్ బుగ్గ జగన్ మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలు, 2వ పీఆర్సీ, సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, జీవో 317 బాధితులకు న్యాయం తదితర ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా చలో హైదరాబాదు కు తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజాక్ జిల్లా కో-చైర్మన్ పెండెం శ్రీనివాస్, జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ గణగాని శశికాంత్ గౌడ్, రాజాపేట మండల జేఏసీ ఇంచార్జి దండే లక్ష్మణ్, ఎంపీవో ఆవుల కిషన్, ఏపీఎం మురహరి, ఆలేరు యూనిట్ అధ్యక్షుడు పోల గురునాథ్, టీఎన్జీవో నాయకులు సునీల్ కుమార్, కే. ఆనంద్, నాగసైదులు, ఆలేరు ఈసీ కర్నాకర్, రాపోలు మధుసూదన్, రాపోలు రామచంద్రారెడ్డితో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్. కె యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల శ్రీకృష్ణ-రాధా వేషధారణలు, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు**
**సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించడమే మా లక్ష్యం**

**- ఆర్.కె యువభారత్ ఫౌండేషన్ చైర్మన్, కన్నెబోయిన రాము యాదవ్**




**ఫిర్జాదిగూడ, సెప్టెంబర్ 05 (పద్మక్రాంతి):**

ఆర్ కె యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ నేతృత్వంలో ఫిర్జాదిగూడలోని వినాయక్ నగర్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫిర్జాదిగూడ ప్రాంతంలో 2023 సంవత్సరం నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఆర్. కె యువ భారత్ ఫౌండేషన్, ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవంతో వేడుకలను నిర్వహించింది. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు ఎన్ఐ ఎఫ్ డి విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఛత్రపతి శివాజీ మహారాజ్ పీఠం అధిపతి శ్రీ యోగేష్ ప్రభు, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ తదితరులు పాల్గొని అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించిన ఆర్ కె యువ భారత్ ఫౌండేషన్ నిర్వాహకులు కన్నెబోయిన రాము యాదవ్, అతని బృందాన్ని అభినందించారు. ఈ వేడుకలలో ఎన్ఐ ఎఫ్ డి విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ-- రాధా వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో ఆహుతలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలందరితో కలిసి నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని గత 3 సంవత్సరాలుగా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. మన పూర్వీకులు అందించిన సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత ద్వారా అందించిన కర్మ సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, గీతాసారాన్ని స్ఫూర్తిగా తీసుకుని ధర్మబద్ధంగా, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య వక్తగా హాజరైన ఛత్రపతి శివాజీ మహారాజ్ పీఠం అధిపతి యోగేష్ ప్రభు భగవద్గీత సారాంశంపై ప్రసంగించారు. శ్రీకృష్ణుడు మానవాళికి అందించిన గీతా బోధనలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికమైనవని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తూ ధర్మమార్గంలో నడవాలని సందేశమిచ్చారు. అదేవిధంగా మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ మాట్లాడుతూ, ఫిర్జాదిగూడ, మేడిపల్లి ప్రాంతాల్లో





కన్నెబోయిన రాము యాదవ్ శ్రీకృష్ణాష్టమితో పాటు అనేక హిందూ పండుగలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యాన్ని తీసుకువస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ఈ ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి యాదవ్, బీజేవైఎం నాయకులు బండారు పవన్ రెడ్డి, కన్నెబోయిన శ్రీనివాస్, బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు, హిందూ బంధు మిత్రులు, మహిళలు, యువత, చిన్నారులు, ఎన్ ఐ ఎఫ్ డి విద్యార్థులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






ఆదివారం, సెప్టెంబర్ 6, 2026

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

ధర్మస్థాపన.. కర్తవ్య నిర్వహణే

# శ్రీకృష్ణుడి జీవన సందేశం....

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..**



**పద్మక్రాంతి, సెప్టెంబర్ 05,(కల్వకుర్తి ప్రతినిధి):**

కడ్తల్ మండలం బాలాజీనగర్ తండాలోని ధనరాశి శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో రెండు రోజులుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి శ్రీ రాధాకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్రీకృష్ణుడు ధర్మాన్ని స్థాపించి, అధర్మాన్ని నిర్మూలించేందుకు అవతరించిన దైవ స్వరూపమని,ఆయన జీవితం సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు,భగవద్గీత ద్వారా ప్రపంచానికి అందించిన కర్మయోగ సందేశం మానవాళికి శాశ్వత మార్గదర్శకమని ఫలితాన్ని ఆశించకుండా కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలనే బోధ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువత శ్రీకృష్ణుడి బోధనల నుంచి స్ఫూర్తి పొంది క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు ఎంతో ముఖ్యమని అన్నారు,శ్రీ రాధాకృష్ణ స్వామివారి కృపతో బాలాజీనగర్ తండా ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఆలయ నిర్వాహకులు భావోజీ బిచ్యా నాయక్,ప్రవచనకర్త శ్రీనివాస్ తో పాటు హరి నాయక్, ధర్మానాయక్,రాములు,పరశురామ్ మరియు స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం వేళ మత్తంగి

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘన నివాళి

**విద్యార్థుల విన్యాసాలు, గురువుల ప్రాధాన్యతను చాటిన ప్రత్యేక కార్యక్రమాలు**






**పటాన్ చేరు,సెప్టెంబర్ 5,(పద్మక్రాంతి):**

భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మత్తంగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థుల అలరించడం. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో ఆకట్టుకుంటూ తమకు ఇష్టమైన గురువుల పాత్రలు పోషించి పాఠశాలలో సందడి చేశారు. సమాజ నిర్మాణంలో గురువుల ప్రాధాన్యతను, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు పడుతున్న శ్రమను వివరిస్తూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

**విద్యార్థుల భవిష్యత్తే గురువుల ధ్యేయం: పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. రాజేష్**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను సన్మార్గంలో నడిపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అసమానమైనదని, సమాజంలో గురువు స్థానం ఎప్పటికీ అత్యున్నతమైనదని పేర్కొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా 'గురువు' ఆకృతి**

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అంతా కలిసి 'గురువు' అనే పదం ఆకారంలో నిలబడి చేసిన విన్యాసం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.

# చిట్కూల్ కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు





- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**మెదక్,సెప్టెంబర్05 (పద్మక్రాంతి)**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా,చిలిపిచేడ్ మండల పరిధిలోని చిట్కూల్ కేజీబీవీలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం ఉంటుందని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఉమాదేవిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అంజలి విద్యార్థులకు,నాణ్యమైన విద్య,భోజనం సరఫరా చేస్తూ,మారుమూల గ్రామాల్లో నుండి విధులకు విచ్చేస్తున్న అంజలి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత తీసుకు రావటం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తమ సేవలందించటం హర్షించదగ్గ విషయమని ఎస్పీ శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. విద్యారంగానికి ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం విద్యార్థినులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి పోక్సో చట్టం,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. బాలికలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను పోలీసు అక్కదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు,పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెప్పారు.
విద్యార్థినుల విద్యాభ్యాసం,భవిష్యత్తు లక్ష్యాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.
ఈకార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏం.అంజలి,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,ఎంఈఓ పాఠశాల అధ్యాపకులు,సీఐలు సందీప్‌రెడ్డి,రంగాకృష్ణ, ఎస్ఐ నర్సింలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మిడ్జిల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది

**- నూతన బస్టాండ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**






**మిడ్జిల్, సెప్టెంబర్ 05 (పద్మ క్రాంతి):**

మిడ్జిల్ మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం ఘనంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఉత్తమ పార్లమెంటేరియన్, స్వర్గీయ డా. సూదిని జైపాల్ రెడ్డి గారి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నారు. దీంతో మిడ్జిల్ మండల ప్రజలకు రాకపోకల సమస్య తీరనుంది.

**ఆధునిక సౌకర్యాలతో బస్టాండ్ - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక వసతులతో బస్టాండ్ ను నిర్మిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.
అంతకుముందు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, గోపాల్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

**కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ నాయకులు:**

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బైరంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, మండల అధ్యక్షులు గౌస్, మాజీ సర్పంచ్ శారద వెంకయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మాజీ సర్పంచ్ సాయిలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకంగా ఉపాధ్యాయుల సేవలు






- **జడ్పీ డిప్యూటీ సీఈఓ చిలుకూరి శ్రీనివాస్**
- **రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**
- **పలువురు ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**ఆలేరు, సెప్టెంబరు 5 (పద్మక్రాంతి) :**

విద్యార్థులకు ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందించాలని యాదాద్రి భువనగిరి జడ్పీ డిప్యూటీ సీఈవో చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. సమాజ బాధ్యత, నైతికతను నేర్పిస్తూ వారి భవిష్యత్తు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. ఆలేరులోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ వికాసానికి కృషి చేస్తున్న పలువురు ఉపాధ్యాయులను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డిప్యుటీ సీఈవో చిలుకూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు వందలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపగలడని పేర్కొన్నారు. విద్యార్థులు తమ గురువులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ నిర్మాణంలో కీలకపాత్ర వహించాలని కోరారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అద్భుత శిల్పులు ఉపాధ్యాయులేనని కొనియాడారు. విద్యార్థులు తమ జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా గుర-ువులను గుర్తుంచుకోవాలని సూచించారు. చదువుతో పాటు మానవతా విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ.. సమాజ సేవయే ధ్యేయంగా తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించుకోవడం తమ సంస్థకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని బృహత్తర కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కంతుల శంకర్, అయిలి సందీప్, కళ్లెం జితేందర్, మొరిగాడి సిద్దులు, గుంద్రాజు నరసింహారాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు స్థానిక ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 22-ఏ నిషేధిత భూముల సమస్యపై బీజేపీ మహా దీక్షకు భారీగా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో తరలివెళ్లిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**పద్మక్రాంతి, సెప్టెంబర్ 5, (కూకట్పల్లి, ప్రతినిధి )**

22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతుల మరియు సామాన్యుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా తరలివెళ్లి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మహా దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ "22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు మరియు సామాన్యుల భూములు ఉండటం వల్ల సంవత్సరాలుగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సొంత భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను కూడ వెంటనే పరిష్కరించి రైతులకు సులభంగా భూ సంబంధిత సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపాలి తెలియజేశారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మరియు సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని రాజేశ్వరరావు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పద్మక్రాంతి
RNI No : TELTEL/2022/85167
తెలుగు దినపత్రిక

# 90 శాతం పూర్తయిన పాలమూరు ప్రాజెక్టు - నిధులు ఇస్తే రెండేళ్లలో పూర్తి - జేపీసీ కన్వీనర్ రాజేందర్ రెడ్డి

## పాలమూరు సాగునీటి హక్కుల పోరాటంలో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలి







**జడ్చర్ల, సెప్టెంబర్ 05 (పద్మ క్రాంతి):**

పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, ప్రభుత్వం చిత్తశుద్ధితో నిరంతరాయంగా నిధులు విడుదల చేస్తే మరో రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశం ఉందని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ కన్వీనర్ జి. రాజేందర్ రెడ్డి అన్నారు. జడ్చర్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన లక్ష్మీదేవిపల్లి సాధన కమిటీ కన్వీనర్ రాఘవాచారితో కలిసి మాట్లాడారు.

2015లో ప్రారంభమైన పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగిందని, వేల కోట్లు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ఆయకట్టుకు నీరు అందలేదని విమర్శించారు. ఇతర పథకాలకు నిధులు ఇచ్చినట్లే ఈ ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించి పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

నార్లాపూర్, ఏదుల, వట్టెం, ఉదండాపూర్ ప్రాంతాల్లో పంప్ హౌస్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు నీటిని తీసుకెళ్లే పనులను, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణ పనులను వేగవంతం చేయాలని కోరారు.

పాలమూరు – రంగారెడ్డి ద్వారా ఎత్తే నీటిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రతిపాదనలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. దిండి ఎత్తిపోతల పథకం పేరుతో, కొత్త రిజర్వాయర్లు, కాలువల పేరుతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) భూములను రైతులు కోల్పోయే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

"మా నీళ్లు మాకే కావాలి – పాలమూరు నీళ్లు పాలమూరికే ఉండాలి" అనే నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఇది భవిష్యత్ తరాల కోసం చేస్తున్న పోరాటమని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు అన్ని వర్గాలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జేఏసీ నాయకులు చన్నకృష్ణయ్య, రాఘవాచారి, శంకర్ బాబు, మోహన్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

---

ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ మహా ధర్నాకు

# భారీగా తరలి రావాలి

- చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ప్రతిపక్ష నేతగా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ మహా ధర్నాకు భారీగా తరలి రావాలి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పిలుపునిచ్చారు.కేసీఆర్ గత 1000 రోజులుగా ప్రజా జీవితానికి, అసెంబ్లీకి దూరంగా ఉంటూనే జీతం తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రజలు తనను ఎన్నుకున్న బాధ్యతను విస్మరించడం ఇది తీవ్ర వైఫల్యమని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఉందని ఆయనపేర్కొన్నారు. చేవెళ్ళ నియోజక వర్గం లోనీ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు , మున్సిపల్ ఛైర్మన్ లు, వైస్ చైర్మన్ లు,ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, బీసీ సెల్ , ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు , డైరెక్టర్ లు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు, మాజీ జడ్పిటీసీ లు అందరు తప్పక రావాలని ఆయన తెలిపారు.

---

# అక్రమార్జనకు అడ్డాలుగా మీసేవా కేంద్రాలు

- అధిక ధరల దోపిడీతో వినియోగదారుల జేబుకు చిల్లు
- కరువైన అధికారుల పర్యవేక్షణ
- పేద, సామాన్య వర్గాలపై మీ సేవా కేంద్రాల ప్రతాపం

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు 5 (పద్మక్రాంతి) :**

ప్రభుత్వ సేవలను ప్రజల గుమ్మం ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'మీసేవా' కేంద్రాలు కొందరి అక్రమార్జనకు అడ్డాలుగా మారుతున్నాయి. నియమ నిబంధనలను నీటిమూటలు చేస్తూ, ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు ఎడాపెడా వసూళ్లకు తెగబడుతున్నారు.కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల నుంచి మొదలుకొని ఆధార్ సవరణలు, రెవెన్యూ సేవల వరకు ప్రతి చిన్న పనికీ ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల కంటే రెట్టింపు, ముమ్మడి మొత్తాలను వసూలు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి.

### ప్రభుత్వ నిర్దేశిత రుసుములకు అదనంగా వసూలు

మీసేవా కేంద్రాల్లో ఆయా సేవలకు చెల్లించాల్సిన రుసుము వసూలు రూపాయలను బోర్డులపై ఒక రకమైన ధరలు ప్రదర్శిస్తూ, వినియోగదారుల నుంచి మాత్రం విచ్చలవిడిగా అదనపు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోర్టల్ ద్వారా వచ్చే అసలు చలానా రసీదును మాత్రమే చేతిలో పెడుతూ, పక్కన అదనంగా తీసుకున్న సొమ్ముకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదు. విద్యార్థుల అడ్మిషన్ల సమయంలో, ప్రభుత్వ పథకాల దరఖాస్తు గడువు ముగుస్తున్న సమయంలో ప్రజల తొందరపాటును ఆసరాగా చేసుకుని భారీగా దండుకుంటున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలతో పాటుగా పలు పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ దోపిడీ అధికమైందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







### అధికారుల ఉదాసీనత - కరువైన పర్యవేక్షణ

పారదర్శక సేవలు అందించాల్సిన మీ సేవా కేంద్రాల ఈ దోపిడీపై ప్రజల నుంచి నిత్యం ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆకస్మిక తనిఖీలు చేపట్టకపోవడం, అక్రమాలకు పాల్పడే కేంద్రాల లైసెన్సులను రద్దు చేయకపోవడంతో నిర్వాహకులు మరింత రెచ్చిపో- ‍…తున్నారు.సామాన్య, మధ్యతరగతి ప్రజలను నిలువునా దోచుకుంటున్న మీసేవా కేంద్రాలపై జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని ప్రతి కేంద్రం వద్ద ప్రభుత్వ ధరల పట్టికను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయించడమే కాకుండా, అధిక ధరలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

---

## విద్యార్థి పై చదువులకు అండగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య



**పద్మక్రాంతి, సెప్టెంబర్ 05,(కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దేటి శేఖర్ అలివేల దంపతుల కూతురు సరిత నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనభర్చి నీట్ సీటు సాధించిన విద్యార్థిని పాటు తల్లిని గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించి ఉన్నంత స్థాయికి ఎదగాలని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ,గుద్దేటి సరితను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి లక్ష్యంతో కష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చు అని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు అనంతరం విద్యార్థిని పై చదువుకొరకు సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అనంతరం రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను,వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి,రమేష్ రాఘవరెడ్డి, కొండల్, పాలాది మల్లేశ్వరి, రిటైర్డ్ ఆర్మీ శ్రీనివాసులు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంగళగిరి శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

---

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం

- వెయ్యి రోజుల పాలనలో పేదలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు
- ఐఎన్‌టీయూసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి
- భానూరి శివశంకర్ గౌడ్

**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యమని,వెయ్యి రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందజేసి అండగా నిలిచిందని,బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని




చేవెళ్ల నియోజకవర్గం టీపీసీసీ--ఐఎన్‌టీయూసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి

భానూరి శివశంకర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులకు నేరుగా ప్రయోజనాలు అందుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో వెయ్యి రోజులుగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని తెలిపారు. పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, వృద్ధులకు చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు వంటి అనేక పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

గత పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, పేదలకు రేషన్ కార్డులు అందించడంలో, గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు అందలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.

బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను గమనించి తగిన బుద్ధి చెప్పాలని భానూరి శివశంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

---

భూగర్భ మురుగు నీటి కాలువ పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- శంకర్ పల్లి మునిసిపల్ ఛైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**

భూగర్భ మురుగు నీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శంకరపల్లి పురపాలక సంఘం ఛైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పురపాలక సంఘం పరిధిలో శనివారం 15 వ వార్డు లో 10 లక్షల రూపాయల స్టాంప్ డ్యూటీ నిధులతో నిర్మిస్తున్న భూగర్భ మురుగు నీటి కాలువ పనులను,10 వ వార్డు లో 5 లక్షల రూపాయల మునిసిపల్ నిధులతో నిర్మిస్తున్న భూగర్భ మురుగు నీటి కాలువ పనులను ప్రారంభమయ్యాయి. ఈ పనులను మునిసిపల్ ఛైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ ఏ.యోగేష్, వైస్ ఛైర్మన్ శ్వేత పాండురంగరెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఈఈ జగదీష్, మరియు మునిసిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# మొకిలాలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికకు శ్రీకారం

- శంకర్ పల్లి ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్

**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**



రంగారెడ్డి జిల్లా మొకిలా గ్రామపంచాయతీ పరిధిలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికకు సంబంధించిన గ్రామసభను గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్‌పల్లి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ హాజరై గ్రామాభివృద్ధి ప్రణాళికపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు.గ్రామపంచాయతీలో ఉన్న వనరులు, ఆస్తులు, మౌలిక వసతులు, అభివృద్ధిలోని లోటుపాట్లను క్షుణ్ణంగా గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా అత్యవసర సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు.నీటి సంరక్షణను గ్రామాభివృద్ధి ప్రణాళికలో కీలక అంశంగా చేర్చాలని ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జలసిరి పథకంలో భాగంగా పంట కుంటల నిర్మాణానికి రైతులు ముందుకు రావాలని, వాటి ద్వారా భూగర్భ జలాలను పెంచడంతో పాటు సాగునీటి లభ్యతను మెరుగుపరచుకోవచ్చని వివరించారు.గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో గ్రామసభను సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.గ్రామ సెక్రెటరీ నరసింహ సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎండి ఆజాం, చేవెళ్ల రాజు, లేగల శ్రీను, ఎల్ కిరణ్, వి వేణు కుమార్, సొసైటీ సీఈఓ (పిఎసిఎస్) కె సురేందర్, టి లక్ష్మణ్, సిహెచ్ ప్రసాద్, మహేష్, మన్నే నవీన్, బి ప్రేమ్ కుమార్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## ఘనంగా ఐజేయు మండల అధ్యక్షునీ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులు



**పద్మక్రాంతి, సెప్టెంబర్ 05, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి పట్టణంలో ఐజేయు మండల అధ్యక్షుడు జహీర్ జన్మదిన వేడుకలను మీడియా మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జహీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జహీర్ మరిన్ని పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో పాటు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మీడియా మిత్రులు ఆకాంక్షించారు. జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జహీర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో, ప్రింట్ మీడియా, మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అభిమానులు పెద్ద పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

### 22-ఏ నిషేధిత భూముల సమస్యపై

# బీజేపీ మహా దీక్ష

- భారీగా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో తరలివెళ్లిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.





**కూకట్పల్లి, సెప్టెంబర్ 5, (పద్మక్రాంతి ప్రతినిధి):**

22-ఏ నిషేధిత భూముల జాబితా నుంచి రైతుల మరియు సామాన్యుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని, భూ భారతి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన మహా దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్‌లు, కార్లతో భారీ ర్యాలీగా తరలివెళ్లి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మహా దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ "22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు మరియు సామాన్యుల భూములు ఉండటం వల్ల సంవత్సరాలుగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సొంత భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. రైతుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, వారికి సంపూర్ణ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ అలాగే భూ భారతి పోర్టల్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను కూడ వెంటనే పరిష్కరించి రైతులకు సులభంగా భూ సంబంధిత సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వారి సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం చూపాలి తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మరియు సామాన్యుల భూముల విషయంలో ఎలాంటి అన్యాయం జరిగినా భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుంది. 22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజక వర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గిరిజనుల జన్యు రక్త వ్యాధుల

# ముందస్తుగానే గుర్తింపు

- రాష్ట్రంలోనే ఉన్న ఏకైక ప్రత్యేక ల్యాబ్‌లో 3 నెలల్లో 121 పరీక్షలు
- 94 మందిలో సమస్యల గుర్తింపు
- వైజాగ్ లోని కెజీహెచ్ కేంద్రంగా పరీక్షలు, చికిత్స ఉచితం

**అమరావతి, సెప్టెంబర్ 5 (పద్మక్రాంతి):**

గిరిజనుల ఆరోగ్యానికి మరింత భరోసా పెరిగింది. గిరిజన ప్రాంతాల్లో తలసేమియా, సికిల్‌సెల్ వంటి జన్యుపరమైన రక్త రుగ్మతలను ముందస్తుగా గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోని కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ (సీఓసీ) ల్యాబ్ ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మేలో ప్రారంభమైన ఈ కేంద్రం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రాంతీయ నిర్ధారణ కేంద్రంగా సేవలందిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టితో గిరిజన ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలను చేరువ చేస్తున్నారు. ఈ క్రమంలో కేజీహెచ్ లో ఉన్న కేంద్రంలో ఇటీవల వరకు 121 రక్త నమూనాలను పరీక్షించగా, 94 నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు గుర్తించారు. పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

#### 94 మందిలో జన్యు వైవిధ్యాలు

పరీక్షల్లో 33 మందిలో సికిల్‌సెల్ ట్రైట్ (హెచ్‌బీఏఎస్) క్యారియర్ స్థితి, 23 మందిలో హోమోజైగస్ సికిల్‌సెల్ వ్యాధి (హెచ్‌బీఎస్‌ఎస్) గుర్తించారు. మరో 10 మందిలో తలసేమియా ట్రైట్, ఆరుగురిలో తలసేమియా మేజర్, మరో ఆరుగురిలో సికిల్‌సెల్?తలసేమియా కలయిక ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇద్దరిలో హెచ్‌బీడీ, హెచ్‌బీసీ, హెచ్‌బీఈ వంటి అరుదైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు బయటపడ్డాయి. మొత్తంగా పరీక్షించిన 121 నమూనాల్లో 94 అంటే 77.7 శాతం నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

#### రూ.2.85 కోట్లతో మౌలిక వసతులు

కేంద్రం ఏర్పాటుకు రూ.2.85 కోట్ల విలువైన పరికరాల మౌలిక వసతులు సమకూరాయి. పరికరాల నిర్వహణ కోసం రూ.16.93 లక్షలు వార్షిక నిర్వహణ ఒప్పందాల (ఏఎంసీ) కింద కేటాయించారు. రియాజెంట్లు, పరీక్షా కిట్ల కోసం రూ.45.54 లక్షలు కేజీహెచ్ సీఎఫ్‌ఎంఎస్ ఖాతాకు జమ చేసి వినియోగానికి కేటాయించారు. ఈ సహకారంతో కేంద్రంలో నిర్వహించే నిర్ధారణ పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను రోగులకు 100 శాతం ఉచితంగా అందిస్తున్నామని కెజీహెచ్ సూపరింటెండెంట్ ఇ. వాణి తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన

# బాకీలను వెంటనే చెల్లించాలి..

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..
- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...
- కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరవేస్తాం...
- మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..
- కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- గిద్దంగుల మాజీ చైర్మన్ రజిని సాయిచంద్...
- ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే అమలు చేయాలి..
- పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు...
- 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై కల్వకుర్తిలో లో బీఆర్ఎస్ భారీ నిరసన...
- 420 హామీలు -- 420 ఫెట్లు' ఫ్లెక్సీతో ఆందోళన..
- కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం...








**పద్మక్రాంతి, సెప్టెంబర్ 05,( కల్వకుర్తి ప్రతినిధి):**

కాంగ్రెస్ ప్రభుత్వంఆరు గ్యారెంటీలు పచ్చి మోసం.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కల్వకుర్తిలో కథన బేరి మహబూబ్నగర్ చౌరస్తాలో శనివారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ఉప్పల వెంకటేష్, గోలి శ్రీనివాస్ రెడ్డి, గిద్దంగుల మాజీ చైర్మన్ రజిని సాయిచంద్, జూపల్లి భాస్కరరావు, ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా "420 హామీలు -- 420 ఫెట్లు" అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "వచ్చే నెల.. 100 రోజులు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, దశరథ నాయక్, విజితా రెడ్డి, లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, భావన్ల మధు, సర్పంచ్ కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొకిలాలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికకు శ్రీకారం

### శంకర్ పల్లి ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్



**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**

రంగారెడ్డి జిల్లా మొకిలా గ్రామపంచాయతీ పరిధిలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికకు సంబంధించిన గ్రామసభను గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్‌పల్లి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ హాజరై గ్రామాభివృద్ధి ప్రణాళికపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు.గ్రామపంచాయతీలో ఉన్న వనరులు, ఆస్తులు, మౌలిక వసతులు, అభివృద్ధిలోని లోటుపాట్లను క్షుణ్ణంగా గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని ఎంపీడీవో స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా అత్యవసర సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు.నీటి సంరక్షణను గ్రామాభివృద్ధి ప్రణాళికలో కీలక అంశంగా చేర్చాలని ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జలసిరి పథకంలో భాగంగా పంట కుంటల నిర్మాణానికి రైతులు ముందుకు రావాలని, వాటి ద్వారా భూగర్భ జలాలను పెంచడంతో పాటు సాగునీటి లభ్యతను మెరుగుపరచుకోవచ్చని వివరించారు.గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో గ్రామసభను సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, సాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామ సెక్రెటరీ నరసింహ సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎండి ఆజాం, చేవెళ్ల రాజు, లేగల శ్రీను, ఎల్ కిరణ్, వి వేణు కుమార్, సొసైటీ సీఈఓ (పిఎసిఎస్) కె సురేందర్, టి లక్ష్మణ్, సిహెచ్ ప్రసాద్, మహేష్, మన్నె నవీన్, బి ప్రేమ్ కుమార్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పద్మక్రాంతి సెప్టెంబర్ 05, (చేవేళ్ల ప్రతినిధి):**

శంకర్ పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన మహిళా అభివృద్ధి కేంద్రం, క్లబ్ ఐనా ఆధ్వర్యంలో తెలంగాణలోని ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో సామాజిక అవగాహన కార్యక్రమం చేపట్టారు. సమాజంతో అనుసంధానాన్ని పెంపొందించడం, పాఠశాల విద్యార్థులతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ పలు ఆసక్తికరమైన కార్యక్రమాల్లో వారిని భాగసావ్యములను చేశారు. విద్యార్థులు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు.ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన శుభాకాంక్షల కార్డులను ఉపాధ్యాయులకు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు ఎంతో ప్రేమతో తయారు చేసిన కార్డులను అందుకున్న ఉపాధ్యాయులు ఆనందం, భావోద్వేగంతో స్పందించారు. విద్యార్థులు చూపిన ఆప్యాయత, గౌరవం వేడుకలకు మరింత ప్రత్యేకతను చాటుకున్నాయి.కళాశాల విద్యార్థులతో నేరుగా మాట్లాడే అవకాశం రావడంతో పాఠశాల విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, వివిధ వృత్తి మార్గాలు, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కలిగింది. తమకంటే ముందున్న తరానికి చెందిన విద్యార్థులతో మాట్లాడటం ద్వారా భవిష్యత్తుపై విస్తృతంగా ఆలోచించే అవకాశం వారికి లభించింది.అదే సమయంలో కళాశాల విద్యార్థులకు కూడా ఈ కార్యక్రమం విలువైన అనుభవాన్ని అందించింది. సమాజంలోని యువత ఎదుర్కొంటున్న పరిస్థితులు, వారి ఆశయాలు, కలలు, విద్యాపరమైన ఆకాంక్షలను దగ్గరగా తెలుసుకునే అవకాశం వారికి లభించింది. విద్యను వాస్తవ జీవిత పరిస్థితులతో అనుసంధానించడంతో పాటు సామాజిక బాధ్యత, సానుభూతి, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది.ఈ కార్యక్రమం ఒక తరం విద్యార్థులు మరో తరాన్ని కలుసుకున్న కార్యక్రమంగా మాత్రమే కాకుండా, రెండు తరాల మధ్య పరస్పర అభ్యాసానికి వేదికగా నిలిచింది. పాఠశాల విద్యార్థులు ఉన్నత విద్య, భవిష్యత్ అవకాశాలపై కొత్త విషయాలను తెలుసుకోగా, కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా వాతావరణం, ఆశయాలు, అనుభవాలను మరింత లోతుగా అర్థం చేసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు స్థానిక సమాజంతో మరింత సన్నిహితంగా మమేకమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల కలలు, ఆశలు, విద్యా ప్రయాణాన్ని దగ్గరగా తెలుసుకునే అవకాశం లభించింది. విద్య అనేది కేవలం తరగతి గదికే పరిమితం కాదని, ఒకరినొకరు అర్థం చేసుకోవడం, అనుభవాలను పంచుకోవడం, సమాజానికి తిరిగి సేవ చేయడం ద్వారా కూడా నిజమైన అభ్యాసం జరుగుతుందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.మహిళా అభివృద్ధి కేంద్రం, క్లబ్ ఐనా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం సామాజిక బాధ్యత, సమాజంతో అనుసంధానం పట్ల వారి నిబద్ధతకు ప్రతిబింబంగా నిలిచింది. తరగతి గది పరిధిని దాటి విద్యార్థులు పరస్పరం నేర్చుకునేలా, అనుభూతులను పంచుకునేలా, ఆప్యాయతను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వినీత, కీర్తి, శిరీష సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.